# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శుక్రవారం 28-11-2025 పేజీలు : 8


**వరంగల్**

ఒక వైపు బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందంటూ ఆయా వర్గాలకు చెందినవారు హైకోర్టు మెట్లు ఎక్కగా మరోవైపు పంచాయతీ ఎన్నికల పర్వంలో గురువారం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు గ్రామపంచాయతీల్లో ఎన్నికల నోటీసులు, ఓటరు లిస్టులను ప్రదర్శించారు. మొదటి విడత నామినేషన్లు వేసేందుకు ఈ నెల 29వరకు గడువు ఉండగా తొలిరోజు గురువారం సందడిగా నామినేషన్ల స్వీకరణ సాగింది. గ్రామాలలో పంచాయతీ ఎన్నికల హడావుడి కనిపించింది. సర్పంచు పదవులకు, వార్డుసభ్యుల పదవులకు పోటీచేసే వారు తమ మద్ధతుదారులతో కలిసి వచ్చి ఆయా కేంద్రాలలో నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.




## మహా మేడారం జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం

- చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు
- పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం
- మీడియా సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి): వచ్చే జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మహా మేడారం జాతరను పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది,జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయ వంతం చేద్దామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు.




7 లో..

## ఆకస్మికంగా ఐకెపి సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్

ఐకెపి నిర్వాహకుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

శాయంపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి : మండలంలోని పత్తిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ ను గురువారం కలెక్టర్ స్నేహ శబరిష్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఐకెపి నిర్వాహకులకు గంట ముందే కలెక్టర్ వస్తుందని సమాచారం

3 లో..



# రేగొండ టౌన్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కొలెపాక వజ్ర బిక్షపతి



**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 27:** రేగొండ టౌన్ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కొలెపాక వజ్ర బిక్షపతి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.గ్రామానికి చెందిన ముఖ్య కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో సమావేశమై అభ్యర్థిని ఖరారు చేశారు. ఆరోగ్య శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా 25 సంవత్సరాలుగా సేవలందించిన విద్యావంతురాలైన వజ్ర అయితే ప్రజలకు ఉత్తమ సేవలు అందించగలుగుతుందని ఎంపిక చేశామని బిఆర్ఎస్ ముఖ్య నాయకులు తెలిపారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రజలకోసం పని చేయాలని గత ఆరు నెలల క్రితమే ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు.రేగొండ టౌన్ లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామన్నారు.తనను బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి,రేగొండ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- ములుగు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 48 సర్పంచ్,420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని,పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్,స్టాటిస్టిక్,వీడియోసర్వేయలెన్స్‌బృందాలు,ఎంసిఎంసి,ఎంసిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం,కానుకల పంపిణీ, ప్రచారం,అక్రమ నగదు రవాణా,ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్‌లు

**తేజవత్ శత్రు నాయక్ మాలోతు రామ్ లాల్**



**నల్లబెల్లి/నవంబరు 27 (ప్రజా జ్యోతి ):** నల్లబెల్లి మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ తేజావత్ శత్రు నాయక్, అర్వయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు రామ్‌లాల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి బీఆర్ఎస్ కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే సాధ్యమైందని, తండాలు గ్రామాల అభివృద్ధిలో పార్టీ కీలక పాత్ర పోషించిందని చేరిక సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. వీరితోపాటు శనిగరం, నందిగామ, బిలియా నాయక్ తండాలకు చెందిన వైనాల రమేష్, నీలం సమత్ రాజు, ఇస్లావత్ సంగులాల్, ఇస్లావత్ శ్రీకాంత్, ఇస్లావత్ నాగరాజు, ఇస్లావత్ రాజేందర్, ఇస్లావత్ మున్నతో పాటు పలువురు యువకులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్ , పాక్స్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు , మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం జాతర ఏర్పాట్లలో అలసత్వం వహించరాదు

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ అధికారులకు మేడారం జాతర సమీక్ష సమావేశం ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ మాట్లాడుతూ..రానున్న మేడారం మహాజాతరకు విచ్చేయనున్న భక్తుల కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని,జాతర ఏర్పాట్లలో ఎటువంటి అలసత్వం వహించరాదని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న పనులపై విస్తృతంగా చర్చించారు.ప్రతి అధికారి కూడా వారికి అప్పగించిన ప్రతి పనిని నిబద్ధతతో చేయాలని జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, డిసిఆర్బీ డిఎస్పీ కిషోర్ కుమార్,సిఎస్బీ డిఎస్పీ నందిరాం,ములుగు డిఎస్పీ రవీందర్,ములుగు జిల్లా సిఐలు,ఆర్ఐలు,ఎస్సైలు, ఆర్ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల ను సన్మానించిన దొంతుల శ్రీనివాస్



**టేకుమట్ల నవంబర్ 27 ప్రజాజ్యోతి న్యూస్:** జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని గా ఎన్నికైన బట్టు కరుణాకర్ ని జిల్లా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానంచేసి,చిత్రపటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేసినా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం,చిట్యాల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్లరవి,శ్రీనివాసరావు,మధుకర్,అనవేన మొగిలి,కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ రేసులో యువ జర్నలిస్ట్




**రఘునాథపల్లి, నవంబర్ 27 ( ప్రజాజ్యోతి):** సర్పంచ్ ఎన్నికల్లో యువ జర్నలిస్ట్ జ్యోతికిషోర్ పోటీ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. పాటలు పాడి ప్రజలు, విద్యార్థులను చైతన్య పరిచాడు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడంతో కాలేజీ యాజమాన్యం ఏడాది పాటు డీటెండ్ చేసింది. అదరకుండా, బెదరకుండా ఎంటెక్ చదివి. ఈనాడు దినపత్రికలో జర్నలిస్ట్ గా రాణిస్తున్నారు. ఉన్నత విద్యావంతుడు కావడం, జర్నలిస్ట్ గా ప్రజల పక్షాన నిలబడి అనేక సమస్యలు వెలికితీశారు. సామాజిక స్పృహ, సేవా గుణం కల్గిన కిషోర్ ను పోటీ చేయాలని జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామస్తులు ప్రతిపాదించారు. పోటీ చేయాలని అనేక మంది పెద్దలు, యువత కోరడతో. స్వతంత్ర అభ్యర్థిగా ప్యానెల్ ఏర్పాటు చేసుకుని పోటీ చేస్తున్నట్లు కిషోర్ ప్రకటించారు. సేవ చేయాలనే లక్ష్యంతో వస్తున్న తనను గ్రామస్తులు తమ బిడ్డలా ఆదరించాలని. గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నత విద్యావంతుడు, జర్నలిస్ట్, సామాజిక స్పృహ కలిగిన కిషోర్ ప్యానెల్ కు బీజేపీ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. మరికొన్ని పార్టీలు కిషోర్ ప్యానెల్ కు మద్దతు ఇచ్చేందుకు చర్చలు జరుపుతున్నాయి.

# సర్పంచ్ బరిలో యువకుల ఉత్సాహం

**ఓటర్లను ఆకర్షించేదుకు ప్రయత్నాలు వేగవంతం**

**ఖానాపూర్/నవంబర్ 27(ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలం లోని పలు గ్రామపంచాయతీలలో సర్పంచ్ బరిలో పోటీకి యువకులు ప్రయత్నాలు వేగవంతం చేశారు. మండలంలో ప్రధానంగా నూతనంగా ఏర్పడ్డ గిరిజన గ్రామ పంచాయతీల నుంచి మెజార్టీ స్థానాల్లో యువకులు రాజకీయ ఆసక్తిని కనబరుస్తున్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పన, పారిశుద్ధ్యం, ప్రభుత్వ సంస్థల పారదర్శక నిర్వహణపై తాము చేపట్టే అంశాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసుకుంటున్నారు. తద్వారా గ్రామస్థాయిలో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. సుమారు రెండు సంవత్సరాల తర్వాత రాబోతున్న పంచాయతీ ఎన్నికలలో తమ గ్రామ అభివృద్ధి కోసం ఓటర్లు ఎవరికి పట్టం కడతారో మరి కొద్ది రోజుల్లో స్పష్టం కానుంది.



# స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత ఎన్నికల నిర్వహించాలి

**అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ.**



**శాయంపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి :** స్థానిక సంస్థలతో పాటు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం కు ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి చేనేత సంఘానికి పర్సన్ ఇన్చార్జిగా పాలకవర్గాని కొనసాగిస్తూ ఎన్నికలు పెట్టకుండా నిర్లక్ష్యానికి గురు చేస్తున్నారని తెలిపారు. చేనేత సంఘం కు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులపై విచారణ చేయాలని అధికారులకు విన్నవించుకుంటే సంఘం పాలకవర్గం రాజీనామాను ఆమోదించి స్పెషల్ ఆఫీసర్ ను నియమించారన్నారు. ఇప్పటికైనా చేనేత సొసైటీ నిధులకు సంబంధించి విచారణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సంఘానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

# ఎల్కతుర్తి సర్పంచ్ ఎన్నికల్లో బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అంబాల స్వప్న కుమారస్వామి

**ఎల్కతుర్తి నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్ ఎస్సీలకు రిజర్వు చేయబడిన స్థానం నుండి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అంబాల స్వప్న నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సర్పంచ్ అభ్యర్థి అంబాల స్వప్న మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఎల్కతుర్తి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ఎల్కతుర్తి గ్రామాభివృద్ధికి నిస్వార్థంతో కూడిన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఏ ఎం సి మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మికంగా ఐకెపి సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**ఐకెపి నిర్వాహకుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం**



**శాయంపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి సెంటర్ ను గురువారం కలెక్టర్ స్నేహ శబరిష్ అకస్మాత్తుగా తనకి చేశారు. ఐకెపి నిర్వాహకులకు గంట ముందే కలెక్టర్ వస్తుందని సమాచారం అందించినప్పటికీ వారి వద్ద ట్యాబు అందుబాటులో ఉంచుకోకపోవడం వారి నిర్లక్ష్యంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఐకెపి ఇన్చార్జికి, ఏపిఎం కు షోకేస్ నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవోకు ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని బస్తాలు వడ్లను ఎగుమతి చేశారు, కాళీ గన్ని సంచులు ఎన్ని ఉన్నాయ్ అంటూ అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏ విధంగా టోకెన్లు ఇస్తున్నారు రిజిస్టర్లు మెంటెనెన్స్ చేస్తున్నారా అంటూ ఆరాధిశారు. ఐకెపి సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఐకెపి నిర్వహలు నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటూ ఇకపై అధికారులు ఎప్పటికప్పుడు సెంటర్లను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ట్యాబ్ ను ఆలస్యంగా తీసుకురావడంతో అందులో రైతు డాటా ఎంట్రీ చేయమని చెప్పడంతో ట్యాబ్ పనిచేయడం లేదని ఇంతకుముందే రిపేరు చేయించి తీసుకొచ్చామని అయినా కూడా సిగ్నల్ ప్రాబ్లం ఉందని నిర్వాహలు చెప్పడంతో సెంటర్ ఓపెనింగ్ కాకముందే టాబ్ పనిచేస్తుందా లేదా చూసుకోరా అంటూ ప్రశ్నించారు. వెంటనే ట్యాబు పనిచేసే విధంగా చూసుకొని రైతుల డాటా ఎంట్రీ చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీడను, నీరును ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



# ప్రతిభ కనబరిచిన జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు



**శాయంపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయులు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి తెలంగాణ ఒలంపియాడ్ పరీక్షల్లో శాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న దీవెన మొదటి బహుమతి సాధించింది. ఎద్దు క్వాన్ట్ సీనియర్ విభాగంలో ఎండి రేష్మ మొదటి బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో బి రుస్మిత ప్రథమ బహుమతి సాధించింది. నాలుగు బహుమతులకు గాను మూడు బహుమతులను పాఠశాల విద్యార్థులు సాధించారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శేఖర్ బాబుకు, బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి మరిన్ని బహుమతులు గెలుపొందాలని ఆకాంక్షించారు.

# రెడ్ క్రాస్ సర్వ సభ్య సమావేశం వాయిదా

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డిసెంబరు 3న జరగాల్సిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ సర్వ సభ్య సమావేశాన్ని జిల్లా కలెక్టర్ వాయిదా వేశారు. కొత్తగా నిర్ణయించిన సమావేశ తేదీ డిసెంబరు 23, ఉదయం 10 గంటలకు సుబేదారిలోని సమీకృత కార్యాలయ భవనంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించనున్నారు. సభ్యులందరూ ఈ నోటీస్ ను ఆహ్వానంగా పరిగణించి హాజరు కావాలని రెడ్ క్రాస్ సంస్థ ప్రకటించింది.

# నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్షున్ని కలిసిన శాయంపేట వాసులు

**శాయంపేట నవంబర్ 27 ప్రజా జ్యోతి :** భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా ఎంపికైన బట్టు కర్ణాకర్ ని గురువారం శాయంపేట కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మారేపల్లి రఘువర్మ, కొమ్ముల వెంకటేష్, వరదరాజులు, చింతల రవిపాల్, రాజేందర్,కుమార్ స్వామి, తదితరులు మర్యాదపూర్వంగా కలిసి శాలువాతో సత్కరించారు.



# బ్యాంక్ రక్తదాన వార్షిక బుక్‌లెట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 27,(ప్రజా జ్యోతి):** హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వార్షిక రక్తదాన బుక్‌లెట్‌ను హనుమకొండ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారంగల్ క్లస్టర్ హెడ్ ప్రదీప్ శర్మ, బ్రాంచ్ మేనేజర్ రవిబాబు, ఓ పి ఎస్ టీమ్‌తో కలిసి బ్యాంక్ ప్రతినిధులు 2007 నుంచి నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమాన్ని వివరించారు. 2013 డిసెంబర్ 6న నిర్వహించిన 1,115 రక్తదాన శిబిరాల ద్వారా 67,902 యూనిట్ల రక్త సేకరణ చేసి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించిన విషయాన్ని కూడా తెలియజేశారు. సామాజిక బాధ్యతగా బ్యాంక్ చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందిస్తూ, రాబోయే డిసెంబర్ 5, 2025న రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అంగీకరించారు. బ్యాంక్ ప్రతినిధులు ఈ సందర్భాన్ని హర్షంతో పంచుకున్నారు.



# బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే గ్రామాలకు భవిష్యత్తు

**-రాబోయేది బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వమే -నా చివరి శ్వాస వరకు మండల ప్రజలకు సేవ చేస్తా**

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నల్లబెల్లి /నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే గ్రామాలకు భవిష్యత్తు రాబోయేది బీఆర్ఎస్ పార్టీది కెసిఆర్ దే అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం నల్లబెల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా గ్రామాలలో అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి నిలిచిపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని పేర్కొన్నారు.తాను తెచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోలేని అసమర్థుడు ప్రస్తుత ఎమ్మెల్యే అని, అభివృద్ధిపై అవగాహన లేని అధికార పార్టీ నాయకులు ఉన్నారని ఆరోపించారు.?తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధికి అవసరమైన రోడ్లు, విద్య, వైద్యం, సాగు, తాగునీటి వంటి మౌలిక వసతులను సంపూర్ణంగా అందుబాటులోకి తెచ్చానని గుర్తుచేశారు.?నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ గెలవాలని ఆయన ఆకాంక్షించారు. బలమైన ప్రతిపక్షంగా ప్రజలకోసం నిత్యం పనిచేస్తున్న తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.? గెలిచిన ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులు, కమిషన్ల కోసం మండలాన్ని విధ్వంసం చేయబోతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఓటు వేయాలని హెచ్చరించారు.? రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని, భవిష్యత్తులో గ్రామాలను బీఆర్ఎస్సే అభివృద్ధి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజకీయాలు ఎలా ఉన్నా, తన తుది శ్వాస వరకు మండల ప్రజలతోనే తన రాజకీయ జీవితం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.? గ్రామ, మండల నాయకులు సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ , పాక్స్ ఛైర్మెన్, క్లస్టర్ బాధ్యులు, ఇతర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఈసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఊటుకూరి అశోక్



**వరంగల్ సిటీ, నవంబర్ 27(ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం ఊటుకూరి అశోక్ (టిపిటిఎఫ్) అధ్యక్షతన గురువారం హనుమకొండలోని సుబేదారి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, టి పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి, డి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా, కార్మికులుగా ఎవరికి వారు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తారని కానీ సదరు సమస్యల అంతిమ పరిష్కారం సామాజిక మార్పు ద్వారానే సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యారంగాన్ని కార్పొరేటైజేషన్ చేసేందుకు ఉద్దేశించిన నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఈపి) వ్యతిరేకించడం ద్వారా మాత్రమే విద్యారంగాన్ని కాపాడుకోగలుగుతామని, అందరూ విద్యా పరిరక్షణ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. యాకయ్య ,ఎ. గోవిందరావు, టీపీటీఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, జిల్లా భాద్యులు పి సురేష్ బాబు, బి జగన్ మోహన్ మండల భాద్యులు జీ రాజేష్, పీ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత లెక్చరర్ మెట్టు రవీందర్, అధ్యక్షులుగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. గోవింద రావు, ప్రధాన కార్యదర్శిగా టిపిటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్, అసోసియేట్ అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు కె భోగేశ్వర్ (టిపిటిఎఫ్) ఉపాధ్యక్షులుగా ఎస్. కుమారస్వామి, ఎండి. మహబూబ్ అలీ, వి.సదానందం, పి.సాంబయ్య, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా విశ్రాంత ఉపాధ్యాయులు కె.దేవదాసు (డిటిఎఫ్), కార్యదర్శులుగా మర్రి మహేష్ (పి డి ఎస్ యు), యు. స్వామి సోమేశ్వర్ రావు, ఎన్.సదానందం, చంద్రమౌళి మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా కె.యాకయ్య, వీరస్వామి లు ఎన్నికయ్యారు.

# రాష్ట్ర వాలీబాల్ సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ల్యాబర్తి వ్యాయామ ఉపాధ్యాయుడు




**వర్ధన్నపేట, నవంబర్ 27 ప్రజా జ్యోతి:** ఈనెల29వతేదీ నుండి డిసెంబర్ రెండవ తేదీ వరకు తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో జరుగు తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ జూనియర్స్ (18 సం%శ్రీశ్రీ% ) పోటీలలో పాల్గొనే క్రీడాకారుల క్రీడా ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయు తెలంగాణ బాలికల జట్టు సెలెక్షన్ కమిటీ సభ్యుడిగా వర్ధనపేట మండలం ల్యాబర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జలగం రఘువీర్ తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్చే ఎంపికయ్యారని( నియామకం అయ్యారని) ల్యాబర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగం శైలజ తెలిపారు.. ఈ కమిటీ ద్వారా ఈ క్రీడా పోటీలలో ఎంపికైన తెలంగాణ బాలికల జట్టు డిసెంబర్ 13 తేదీ నుండి రాజస్థాన్ రాష్ట్ర చిరావ పట్టణంలో జరుగు జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారు గతంలో కూడా జలగం రఘువీర్ అనేకమార్లు రాష్ట్ర పాఠశాలల వాలీబాల్ బాలికల మరియు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర బాలికల జట్టు ఎంపిక కమిటీ సభ్యులుగా, రాష్ట్ర బాలికల వాలీబాల్ కోచ్ గా వ్యవహరించారు.. రాష్ట్ర వాలీబాల్ జట్టు ఎంపిక కమిటీ సభ్యుడిగా ఎంపికైన జలగం రఘువీర్ ను రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గజ్జల రమేష్ బాబు ప్రధాన కార్యదర్శి ఎన్.వి హనుమంత్ రెడ్డి కోశాధికారి కృష్ణ ప్రసాద్,ల్యాబర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు, పాఠశాల పూర్వ విద్యార్థులు గ్రామస్తులు అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్దికి రజితోత్సవ సిల్వర్ జూబ్లీ పంబ హారట్ ఆహ్వానం

**నర్సంపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి)::** శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి 25 ( పంచవి%శీ%శతి) మండల పూజ మహోత్సవ ఆహ్వానం రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలు పంబా ఆరాట్ మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్,నర్సంపేట అయ్యప్ప స్వాములు..శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ వారు ప్రతి సంవత్సరం 09- 12- 2025 నిర్వహిస్తున్న పంబా ఆరాట్ మహోత్సవ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది.అయ్యప్ప స్వామి భక్తునిగా గత 25 సంవత్సరాలు (సిల్వర్ జూబ్లీ) గా పంబా ఆరాట్ మహా అన్నదాన ( ప%శీ%బా సద్ది) కార్యక్రమానికి దాతగా పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు, ఆలయ కమిటీ బాధ్యులు, అయ్యప్ప స్వాములు దేవాలయ అర్చకులు పాల్గొన్నారు..



# నామినేషన్, పోలింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

**వర్ధన్నపేట నవంబర్ 27, ప్రజా జ్యోతి:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అంకితభావంతో పని చేయాలని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖకమిషనర్బాలమాయ దేవి అధికారులకు సూచించారు.గురువారం సాధారణ పరిశీలకులు,బాల మాయ దేవి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లతో కలసినామినేషన్ల కు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. వర్ధన్నపేట మండలం కట్ర్యాల, కడారి గూడెం, ఇల్లంద ,రామోజీ కుమ్మరిగూడెం తండ గ్రామపంచాతీలకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు . రిటర్నింగ్ అధికారుల ట్రైనింగ్, నిర్వహణ విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. క్లస్టర్ల వారిగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ , మెడికల్ క్యాంప్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ,గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీవో సుమ , జిఎం ఇండస్ట్రియల్ అధికారి నరసింహమూర్తి తో పాటు సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీవోలు, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా సాయిబాబా దేవాలయం వార్షికోత్సవం

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర**





**గణపురం ప్రజాజ్యోతి నవంబర్27:**
గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయ 16వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వినయ్ భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి శశిధర్ గౌడ్ వసుధ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గణపురం మండలంలో ప్రారంభమైన పంచాయితీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**మొదటిరోజు సర్పంచ్ లకు 6 వార్డు మెంబర్లకు 2 నామినేషన్ల స్వీకరణ**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్27:**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత జరగనున్న ఎన్నికలకు సంబంధించిన నా మినేషన్ల ప్రక్రియ గణపురం మండలంలో గురువారం ప్రారంభమైంది. మొదటిరోజు మండల వ్యాప్తంగా 06 సర్పంచులకు 02 వార్డు సభ్యులకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. గణపురం బొల్లం అరుణ, ధర్మరావుపేట గ్రామంలో ఆకుల సుభాష్ , గొల్లపల్లిలో ఉడిగె అరుణ్ కుమార్, మైలారంలో ఒకటి వెంకటేశ్వర పల్లి లో రెండు నామినేషన్లు దాఖలు చేయగా వార్డులకు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.



# గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులకు దాఖలైన నామినేషన్లు

**ఏటూర్ నాగారం నవంబర్ 27 ప్రజా జ్యోతి :**
ఏటూర్ నాగారం మండలంలో గ్రామ పంచాయితీల సర్పంచ్ వార్డు సభ్యులకు గురువారం తొలి రోజు సర్పంచులకు నామినేషన్లు వార్డు సభ్యులకు దాఖలైనట్లు ఏటూర్ నాగారం ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. ఏటూర్ నాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ నుండి ములుగు జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ మండల అధ్యక్షుడు చిటమట రఘు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న.జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్.ఆధ్వర్యంలో గుడ్ల శ్రీలత. ఇర్సవడ్ల జాన్సీ రాణి లు నామినేషన్ దాఖలు చేశారు.




# హన్మకొండ డిసిసి అధ్యక్షుణ్ణి కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మండల అధ్యక్షుడు మునుకుంట్ల కోటేశ్వర్

**సంగెం,నవంబర్27(ప్రజాజ్యోతి):**
హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మునుకుంట్ల కోటేశ్వర్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు ఆగపాటి రాజు మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు గుండేటి రాజు యువజన కాంగ్రెస్ నాయకుడు గుండేటి శ్రీకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్, వార్డు సభ్యులుకు మొదటిరోజు దాఖలాలైన నామినేషన్లు


**పర్వతగిరి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**
గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డ్ సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ లో భాగంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామ పంచాయతీ లలో ఎంపిఓ శేషు వివరాల ప్రకారం (34) సర్పంచ్ అభ్యర్థులు (24) వార్డ్ సభ్యులకు నామినేషన్ లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు.




Sarpanch

| Sl No | GP Name | Sarpanch | Ward - I | Ward - II |
|---|---|---|---|---|
| 1 | AB Thanda | 2 | 1 | |
| 2 | Ananthraram | 1 | 1 | |
| 3 | Annaram shareef | 2 | 3 | |
| 4 | Burgmalla | 0 | 1 | |
| 5 | Battu thanda -2 | 0 | 0 | |
| 6 | Chintha Nekkada | 3 | 0 | |
| 7 | Chowtapally | 4 | 2 | |
| 8 | CK. Thanda | 0 | 0 | |
| 9 | Doopa thanda | 0 | 0 | |
| 10 | Dowlathnagar | 0 | 0 | |
| 11 | Enugallu | 1 | 1 | |
| 12 | Gopanpally | 1 | 0 | |
| 13 | Gugulothu thanda | 0 | 0 | |
| 14 | Gorugutta thanda | 2 | 0 | |
| 15 | Hatya thanda | 4 | 0 | |
| 16 | Islavath thanda | 0 | 0 | |
| 17 | Jamalapur | 2 | 0 | |
| 18 | Kalleda | 0 | 0 | |

# బి ఎస్ ఆర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్27:**
జయశంకర్ జిల్లా భూపాలపల్లి గణపురం మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉల్లెగ్గిల రాజు,రాపోలు తేజ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెట రవీందర్, తాళ్లపల్లి భాస్కర్ రావు, చేకూరి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్27:**
గణపురం మండల కేంద్రానికి చెందిన యూత్ నాయకుడు గాజర్ల రాజు (చింటూ) వెడ్స్ ప్రసన్న వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వధించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపురం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవమేనా

**రాయపర్తి,నవంబర్27ప్రజాజ్యోతి:**వరంగల్జిల్లారాయపర్తిమండలంలోని కిష్టాపురం గ్రామ సర్పంచ్ గా కొండం రంగారెడ్డి ని గ్రామస్తులు పార్టీలకతీతంగా అఖిలపక్షంగా ఏర్పడి గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారా ? అన్న ప్రశ్నకు గ్రామస్తులు అవునని ఏకీ భవిస్తున్నారు. గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న కొండం బ్రదర్స్ గ్రామానికి చేసిన ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టినందులకు కృతజ్ఞతగా గ్రామస్తులంతా ఏకమై పార్టీల కతీతంగా నిర్ణయం తీసుకొని గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిసింది. వీరితోపాటు 8 మంది వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవం అయినట్టు తెలిసింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 100% సర్పంచి వార్డు సభ్యులను ఏకగ్రీవం ఉంటుందని తెలుపుతున్నారు. సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికను నామినేషన్ల చివరి రోజు 29 తేదీన అధికారికంగా ప్రకటించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.



# గ్రామ సర్పంచ్ వార్డ్ సభ్యులకు దాఖలైన నామినేషన్లు

**రాయపర్తి నవంబర్ 27 ప్రజా జ్యోతి :**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయితీల సర్పంచ్ వార్డు సభ్యులకు గురువారం తొలి రోజు 40 సర్పంచులకు గాను 45 నామినేషన్లు 342 వార్డు సభ్యులకు దాఖలైనట్లు ఎంపీడీవో కిషన్ తెలిపారు.

# చలో హైదరాబాద్ బీసీల యుద్ధభేరి సభను విజయవంతం చేద్దాం

**బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్**



**నర్సంపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్ర పూరితంగానే బీసీ ల రిజర్వ్ స్థానాలను జనరల్ కు మళ్లించారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన బీసీ రిజర్వేషన్లను సాధించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదు అనిబీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు .గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను నిట్టనిలువున తగ్గించి బీసీలను రాజకీయ సమాధి చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వారి కుట్రల ఫలితంగానే 60 శాతం ఉన్న బీసీలకు 17 శాతం కూడా రిజర్వేషన్లు దక్కకుండా పోయాని బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నెంబర్ 46 తో 17 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో కేవలం 276 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేలకు పైగా బీసీ సర్పంచ్ స్థానాలకు గండి కొట్టి బీసీలకు రావలసిన రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానంలో కేటాయించి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా అధిపత్య కులాల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు రాష్ట్రంలో 30 మండలాల్లో ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వు కాలేదని అంతేకాకుండా 80 మండలాల్లో అరకొర ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని మరికొన్ని గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ కాలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికే తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ నెల 30న చలో హైదరాబాద్ పేరుతో ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ మేధావులు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన ,విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటం**

**జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం**



**ఏటూర్ నాగారం నవంబర్ 27 ప్రజా జ్యోతి:**
ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి. టీచర్స్ యూనియన్జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం అన్నారు.వెంకటాపురం మండలం కేంద్రం లో స్టేట్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పుణె%శీ% రమణయ్య, ప్రధాన కార్యదర్శి పాండా రామారావు ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష అనేది తీవ్ర మానసిక సంకటంగా మారిందని అన్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, బావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు సమర్థవంతులని వారు ఎన్ని పరీక్షలైనా ఎదుర్కొని నిలుస్తారని అన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు టెట్ పరీక్ష క్వాలిఫై కావాలి అనే తీవ్ర మానసిక ఒత్తిడిలో ఉన్నారని, ఉపాధ్యాయులను ఇలా ఒత్తిడికి గురి చేయడం వలన తరగతిగది బోధన నాణ్యత దెబ్బతింటుందని, తరగతిగది బోధన అభ్యసన ప్రక్రియకు ఇది ఆటంకంగా మారిందని అన్నారు. సమర్థవంతమైన ఉపాధ్యాయులకు మళ్లీ మళ్లీ పరీక్షలు ఎందుకని ప్రశ్నించారు. కావునా ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని అన్నారు.ప్రస్తుత0 ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న టెట్ సమస్యపై, ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కలిగించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర సంఘం సుప్రీంకోర్టు లో న్యాయపోరాటం చేస్తున్నదనీ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై స్టేట్ టీచర్స్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో బలమైన కార్యకర్తల బృందం సంఘం ఎస్టీయూ సంఘం సొంతం అని,రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పరిష్కరించడంలో స్టేట్ టీచర్స్ యూనియన్ ముందుంటుందని అన్నారు.రాష్ట్రంలో ,జిల్లాలలో మండల స్థాయిలో అత్యంత చురుకైన నాయకత్వం కలిగి, బలమైన ఉపాధ్యాయ సంఖ్య సభ్యత్వం కలిగిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల అధ్యక్షులు అడప రాజేందర్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు జిల్లా అడిషనల్ జనరల్ సెక్రెటరీ నాయుడు అసోసియేట్ అధ్యక్షులు పోతు రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు, ఉపాధ్యాయులు .శిరీషా.ఉషారాణి,. సమ్మక్క శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వం

**మహిళలకు నెలకు రూ,2500/- హామి ఏమైంది.**

**- తులం బంగారం హామీ ఎప్పుడిస్తారు.**

**- విద్యార్థినులకు స్కూటి లు ఎపుడిస్తారు.**

**మహిళలకు అన్నీ విధాల మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ.**

**నర్సంపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** నర్సంపేట రూరల్ మండలం లోని పాత మగ్దూంపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో మహిళలకు నెలకు రూ,2500/- ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని అదేవిధంగా ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం ఇస్తామని చెప్పి ఆడబిడ్డలకు మోసం చేసిందని అదేవిధముగా చదువుకున్న అమ్మాయిలకు స్కూటీలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి ఆడబిడ్డలను మోసం చేశాడని ఈ విధంగా ఆడబిడ్డలను మోసం చేసిన ముఖ్యమంత్రి కి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించి గట్టి గా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి లు మోటూరి రవి,బండారి రమేష్,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి,గ్రామ పార్టీ అధ్యక్షుడు బషీర్,పోలేపల్లి రమేష్,మేకల సదయ్య,నాంపల్లి వీరయ్య,నాంపల్లి రాములు,మామిడి మొగిలి,నాంపల్లి మల్లయ్య,జన్ను రమేష్,చెరుపల్లి రాజు,వేల్పుల స్వామి,సయ్యద్ యాకూబ్,పటాన్ వలి,షేక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.ం



# గ్రామాల్లో మొదలైన నామినేషన్ల పర్వం

**ప్రజాజ్యోతి రేగొండ నవంబర్ 27:**భూపాలపల్లి నియోజకవర్గం లోని రేగొండ,కొత్తపల్లి గోరి మండలాల్లో మొదటి విడత నామినేషన్ల పర్వం గురువారం నుంచి నామినేషన్ కేంద్రాలలో అధికారులు స్వీకరిస్తున్నారని ఎంపీడీవోలు ఎం వెంకటేశ్వర్ రావు, గడ్డం రాంప్రసాద్ రావు లు పేర్కొన్నారు. గురువారం నామినేషన్ల పర్వం ప్రారంభం కావడంతో రేగొండ మండలంలో ఏర్పాటు చేసిన ఆరు నామినేషన్ కేంద్రాలలో కనపర్తి గ్రామ సర్పంచి అభ్యర్థులుగా 6 నామినేషన్లు, వార్డులు3, రంగయ్యపల్లె, సర్పంచి లో సర్పంచి ఒకటి,బాగిర్తి పేట,గూడెపల్లె రెండు,రూపురెడ్డి పల్లె నాలుగు సర్పంచి నామినేషన్లతోపాటు వార్డు సభ్యులకు మరో ఐదు నిమిషములు వచ్చారని ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు తెలుపగా,కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో సర్పంచి 4, నిజాం పల్లె 2, చిన్న కోడపాక 1 రాగా, 9 వార్డు సభ్యులకు నామినేషన్లు మొదటి రోజు అభ్యర్థులు దాఖలు చేశారని ఎంపీడీవో రాంప్రసాద్ రావు తెలిపారు.నామినేషన్ల పర్వం ప్రజలు కావడంతో రేగొండ మండల కేంద్రంలోని నామినేషన్ కేంద్రంతో పాటు కేంద్రాలలో స్థానిక ఎస్సై రాజేష్, సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి లు గ్రామాల్లో పర్యటిస్తున్నారు.ఆయా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు తుల్జారాణి,మమతారెడ్డి,సరిత,రాంబాబు, ఆర్డబ్ల్యుసి ఏఈ సౌజన్య, ఉపాధ్యాయులు అనిత నామినేషన్ కేంద్రాల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు.మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రశాంతంగా జరిగింది.



# వివాహ వేడుకలో పాల్గొన్న గ్రంధాలయ చైర్మన్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్27:** గణపురం మండల కేంద్రానికి చెందిన గాజర్ల రాజు గౌడ్ చింటూ , ప్రసన్నల వివాహ రిసెప్షన్ లో భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు గౌడ్ , తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్,మెంగాని అశోక్ గౌడ్ జక్క రమేష్ గౌడ్ మేనం సంపత్, ముత్యాల రాజబాబు గౌడ్,, కడారి విక్రమ్, లడ్డు, రాజు, తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



## పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ గురువారం డిజిపి ఆఫీస్ నుంచి వచ్చిన రెయిన్ కోట్లు,టీషర్ట్ లను జిల్లా పోలీస్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసులు కాలం,సమయంతో సంబంధం లేకుండా 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని,అట్టి వారికి కాలానుగుణంగా, రెయిన్ కోట్లు,స్వెట్టర్ లు,టీ షర్ట్ లు ఇవ్వడం ద్వారా వారి విధులలో వారికి కొంత తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ శివం ఉపాధ్యాయ, ములుగు డిఎస్పీ రవీందర్, ఆర్ఐఅడ్మిన్ స్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

## రఘునాథ్ పల్లె గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన యువకుడు నాయకులు

**ఎడ్ల సందీప్**



**ప్రజా జ్యోతి జఫర్ గడ్నవంబర్ 26:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా తొలి రోజు నామినేషన్ల లో భాగంగా యువ నాయకుడు ఎడ్ల సందీప్ గ్రామ యువకులతో కలిసి రఘునాథ్ పల్లె గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. సందీప్ మాట్లాడుతూ ప్రతి గ్రామం లో యువతకు సర్పంచ్ గా అవకాశం ఇవ్వండి అని తెలిపారు.

## జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు తరలిన సిద్ధార్థ విద్యార్థులు

**. చెన్నారావుపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు గురువారం తరలి వెళ్లారు. జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి పాఠశాలలో మూడు రోజులపాటు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శన కోసం విద్యార్థులు తరలి వెళ్లారు. పాఠశాలలో 12 ఎగ్జిబిట్లతో తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండం కరుణాకర్ రెడ్డి. గైడ్ టీచర్లు దామెర గణేష్ నామాల సృజన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మహా మేడారం జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం

- చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు
- పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం
- మీడియా సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
వచ్చే జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మహా మేడారం జాతరను పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది,జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయ వంతం చేద్దామని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ అన్నారు. గత మహా మేడారం జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో సమన్వయ కమిటి సమావేశం ఓఎస్డీ శివం ఉపాధ్యాయ,డిఎస్పీ రవీందర్ లతో కలిసి జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50లక్షలమంది భక్తులు వచ్చే అవకాశం ఉందని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పది వేల మంది పోలీస్ సిబ్బంది నియమిస్తున్నామని,మేడారం లోని అమ్మవార్ల గద్దెల వద్ద మాస్టర్ ప్లాన్ తో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. మేడారం జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి అందరికీ ఒకే నిబంధనలు ఉంటాయని, 99 శాతం ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలిపారు. గతంలో రెండు మేడారం జాతరల సందర్భంగా పని చేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నానని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మేడారం జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని,ప్రత్యేక నినాదంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా భక్తులకు వివరించడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఇతర సమయాలలో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని,చెడు వ్యసనాలపై యువకులకు అవగాహన కలిగించడానికి కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అక్రమంగా ఇసుక,ఎర్ర మట్టి, ఇతరవస్తువులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని,పలు రకాల పశువులు జాతీయ రహదారి పైకి రాకుండా వాటికి సంబంధిత యజమానులకు ముందు సమాచారమందించి వినని పక్షంలోపశువులను గోశాలకు తరలిస్తామన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ములుగు జిల్లాలో పలు రకాల పనులు చేయడానికి వచ్చిన సందర్భంలో వారి వివరాలను పూర్తిగా సేకరించాలని,దీంతో పలు క్రైం సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. మేడారం జాతర సందర్భంగా పాత్రికేయులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆలోచిస్తామని,జాతర విషయంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఎలాంటి సంఘటనలు జరిగిన తన దృష్టికిగాని ఇతర అధికారులు దృష్టికి గాని తీసుకుపోవాలని,ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించకుండా సమస్య పరిష్కారం కోసం పాత్రికేయులు సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు.

## నామినేషన్ సెంటర్లు,పోలింగ్ కేంద్రాలను జిల్లా అధికారుల ఆకస్మిక తనిఖీ



**పర్వతగిరి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**
జిల్లా ఎన్నికల అధికారి,వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మరియు జిల్లా జనరల్ అబ్జార్వర్ బాల మాయాదేవి (కమిషనర్ బీసీ వెల్ఫర్ ఐఏఎస్ )గురువారం మండలాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డిసెంబర్ 11 తేదీన జరగనున్న సర్పంచ్ వార్డు మెంబర్ ల ఎన్నికల పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని వారు స్థానిక అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్నారం, పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన నామినేషన్ ప్రక్రియ మరియు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. అన్నారం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ సిబ్బందికి తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఫర్నిచర్, లైటింగ్,వెబ్ కాస్టింగ్,త్రాగు నీరు,టాయి లెట్లు సిద్ధం చేయాలని తహశీల్దార్ మరియు ఎంపీడీవోను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్‌తో పాటు మైక్రో అబ్జర్వర్లను నియమించనున్నామన్నారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కూడా చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్షన్ ఎక్స్ పెండేచర్ అడ్వైజర్ సునయన చౌహాన్,డిప్యూటీ కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్డివో సిఈవో రామ్ రెడ్డి,ఆర్డివో సుమ, ఎమ్మార్వో వెంకటస్వామి,యంపిడిఓ శంకర్ నాయక్, పర్వతగిరి క్లస్టర్ ఎలక్షన్ ఆర్ఓ తిరునగరి ప్రశాంత్,యంపిఓ శేశాంజన్ స్వామి, యస్ఐ బి.ప్రవిణ్,కార్యదర్శి రఘు లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**చెన్నారావుపేట నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**
ఎంసి పి ఐ యు పార్టీ చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ లో ఎం సిపిఐయు చెన్నారావుపేట మండల కమిటీ సభ్యుడు పాపయ్య పేటగ్రామంవాసి అబ్బదాసి అశోక్ పెళ్లికి హాజరై



వధూవరులను ఆశీర్వదించడంజరిగింది. ఈ కార్యక్రమంలో రాజు తదితరు లు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మీడియాసెంటర్ ప్రారంభం

## కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు



**హనుమకొండ నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, ఇన్చార్జి డిపిఆర్ఓ అయూబ్ అలీని అడిగి తెలుసున్నారు. మీడియా సెంటర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు, జిల్లాలో మండలాల వారీగా మూడు విడతల్లో జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్ వివరాలు, ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇతర అధి కారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మూడు దశలలో ఎన్నికల నిర్వహణ-నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ**

**జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495-జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**



**హన్మకొండ నవంబర్ 27(ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, మూడు దశలలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందని, ఉల్ ఈరోజు(27వ తేదీ గురువారం) నుంచి నామినేషన్ లను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు మూడు దశలలో నిర్వహించడం జరుగుతుందని మొదటి విడతలో భీమాదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మూడు మండలాలలోని 69 గ్రామపంచాయతీలకు 658 వార్డు లకు నేటి (ఈ నెల 27 తేదీ) నుండి నామినేషన్ ల స్వీకరిస్తున్నట్లు , తేదీ.11.12.2025 గురువారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. రెండవ దశ పోలింగ్ ధర్మసాగర్, హసన్పర్తి, ఐనవోలు, వేలేరు, పరకాల మొత్తం ఐదు మండలాలలోని 73 గ్రామ పంచాయతీలకు , 694 వార్డ్ లకు,తేదీ.30.11.2025 ఆదివారం నామినేషన్ ల స్వీకరణ ప్రారంభం అవుతుందని , తేదీ.14.12.2025 ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. మూడవ దశలో ఆత్మకూరు, దామెరా,నడికూడ, శాయంపేట్ నాలుగు మండలాలలోని 68 గ్రామపంచాయతీలకు , 634 వార్డ్ లకు తేదీ.03.12.2025 బుధవారం రోజున నామినేషన్ ల స్వీకరణ ప్రారంభం అవుతుందనితేదీ.17.12.2025 బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. తేదీ 2.9.2025 ఫోటో ఎలాక్టోరల్ రోల్ ప్రకారం జిల్లాలోని 12 మండలాల్లో మొత్తం 3,70,871 ఓటర్లు ఉండగా 1,80,666 పురుషులు, 1,90,201 మహిళలు, నలుగురు ట్రాన్స్జెండార్స్ ఉన్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కగా అమలయ్యేలా నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. 2382 బ్యాలెట్ బాక్సస్లు అవసరముండగా20 శాతం అధికంగా 3070 బ్యాలెట్ బాక్స్ లను అందుబాటులో వుంచినట్లు అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ మెటీరియల్ కిట్లుపంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు 1480 పి ఓ లు, 1891 ఓ పి ఓ లను నియమించినట్లు తెలిపారు. మొదటి విడతలో పోలింగ్ జరిగే 658 పోలింగ్ స్టేషన్ల లో సమస్యాత్మకమైన 14 గ్రామ పంచాయతీ ల్లోని 166 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా రెండవ విడతలో 18 గ్రామ పంచాయతీల్లోని 208 పోలింగ్ కేంద్రాలలో, మూడవ విడతలో 20 గ్రామ పంచాయతీల్లోని, 212 సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తో పాటు 66 మంది మైక్రో అబ్జార్వర్లను నియమించామని తెలిపారు.ప్రతి మండలంలో క్లస్టర్ లను ఏర్పాటు చేశామని నామినేషన్ దాఖలాలు చేసే అభ్యర్థులు వారి క్లస్టర్ లో సూచించిన గ్రామపంచాయతీలలో నామినేషన్ సమర్పించవచ్చని పేర్కొన్నారు.ఓటింగ్ ప్రక్రియ వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ ద్వారా రికార్డ్ చేయడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పరిశీలించడానికి వ్యయ పరిశీలకులను కూడా సిద్ధం చేశామని , సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు 5 వేల జనాభా కు పైగా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థి 2 లక్షల 50 వేల రూపాయల వరకు,వార్డ్ సభ్యులకు 50 వేల రూపాయలు, 5 వేల జనాభా తక్కువగా ఉన్న గ్రామాలలో ఒక లక్ష 50 వేల రూపాయలు వార్డ్ సభ్యులు 30 వేలవరకు ఖర్చు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ప్రతి మండలానికి రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, జిల్లా సరిహద్దుల్లో 4 ఎస్ ఎస్ టి బృందాలు కటాక్షపూర్, ఎల్కాతుర్తి, ఫున్నెల్ క్రాస్ రోడ్, పెద్దపెండ్యాల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు.2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ ఎస్టీ లకు, ఎస్ సి పి సి సర్వే 2024 డాటా ప్రకారం బీసీలకు ఇతరులకు డెడికేషన్ కమిటీ 46 జీవో నెంబర్ ను అనుసరించి రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అన్నారు.ఎన్నికల అభ్యర్థులకు ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే జిల్లా కేంద్రంలో , స్థానిక ఎంపీడీవో కార్యాలయాలలో హెల్ప్ లైన్ డెస్క్ లను ఏర్పాటు చేశామని వీటి ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సహాయక కేంద్రం 24 గంటల పాటు పనిచేస్తుందని, ఎన్నికలకు సంబంధించి సందేహాలు, ఫిర్యాదుల కోసం సహాయక కేంద్రం ఫోన్ నెంబర్ 7981975495 ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ స్నేహ శబరిష్ కోరారు.

# అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ కు ఎదురుదెబ్బ

**- కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బీజేపీ లోకి చేరికలు**



**దామెర, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కి దామెర మండలంలో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. పెద్ద మొత్తంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి ముఖ్య కార్యకర్తలు బీజేపీ లో చేరారు. పరకాల నియోజకవర్గం దామెర మండలం పసరగొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు, యూత్ అధ్యక్షులు బండారి రాజేష్, బండారి నరేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మంద రాజు ( బుచ్చి కొండయ్య) మేడిపల్లి బాబు పసరగొండ గ్రామ బిజెపి నాయకులు కొట్టే రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దామెర మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంద రమేష్, మాజీ మండల్ అధ్యక్షులు జంగిలి నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శిలు సూర చందర్, గండు ముఖేష్, పరుశరామ్, గోగుల సమ్మి రెడ్డి, బీజేవైఎం నాయకులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ఇన్ స్పైర్ అవార్డుల వైజ్ఞానిక ప్రదర్శన

**జగిత్యాల టౌన్,నవంబర్ 27,ప్రజాజ్యోతి:** విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే కాకుండా వారిలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఏటా కేంద్ర శాస్త్రసాంకేతిక ంత్రిత్వశాఖ, రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ మానక్ పోటీలను నిర్వహిస్తోంది.సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతూ వైజ్ఞానిక, గణిత, పర్యావరణ అంశాలపై రూపొందించిన నమూనాలను విద్యార్థులు ప్రదర్శించనున్నారు.నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలిచే వైజ్ఞానిక ప్రదర్శనలకు జిల్లా ముస్తాబు అయినది. జగిత్యాల లో ఏకకాలంలో 2024-25 విద్యా సంవత్స రానికి సంబంధించి జిల్లాస్థాయి ప్రేరణ వైజ్ఞానిక ప్రదర్శన (ఇన్స్పైర్ అవార్డు మానక్) తో పాటు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధిత జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నవంబర్ 28, 29 తేదీలలో పాత బస్ స్టాండ్ వద్ద గల ప్రభుత్వ (పురాతన) ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్నారు జిల్లా లోని అన్ని పాఠశాలలు విద్యార్థుల కొత్త ఆవిష్కరణల తో పాల్గొంటున్నారు అని జిల్లా విద్యాధికారి కె.రాము తెలిపారు.రెండురోజులు ఓల్డ్ హై స్కూల్ లో వైజ్ఞానిక ప్రదర్శన కు విధులు నిర్వహించబోయే ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సన్నాహక సమావేశం లో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా సజావుగా ప్రదర్శన జరగటానికి ఏర్పాటు చేసిన వివిధ కమిటీలకు వారి బాధ్యతలు తెలియజేశారు. హాజరు అయ్యే విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు సైన్స్ ఎగ్జిబిట్ లకు ఏర్పాటు చేయు వసతులు ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు,నవంబర్ 28 శుక్రవారం కోరుట్ల డివిజన్ లోని పాఠశాలలు సందర్శించవచ్చని 29 వ రోజు శనివారం రోజు జగిత్యాల జిల్లా డివిజన్ లోని పాఠశాలలు సందర్శించవచ్చు అని జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము తెలిపారు.